
# తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఒకే దేవుడు

పిల్లలకు బోధించేవారు T5b చదివి అధ్యయనం చేయాలి




**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, యేసు మరియు ఆయన అపొస్తలులు బోధించిన దానికి మేము విలువనివ్వడానికి మరియు పరలోకపు తండ్రియైన దేవుడు యేసు రూపంలో మా వద్దకు వచ్చాడనీ పరిశుద్ధాత్ముడు దేవుని ఆత్మయేనని విశ్వసించడానికి సహాయం చేయండి."

**గమనిక :** నిజమైన దేవుడు ఒక్కడే ఆయనే తండ్రియైన దేవుడు (మనలను సృష్టించిన సృష్టికర్త) కుమారుడైన దేవుడు (మనలను విడుదల చేసిన యేసు) మరియు ఆత్మ దేవుడు (మన దైవిక సహాయకుడు) యోహాను యేసు బాప్తీస్మం విషయంలో వ్రాసినట్టుగా వారు సృష్టికార్యంలోనూ రక్షణకార్యంలోనూ కలిసి పని చేస్తారు.

**1. త్రిత్వమును గూర్చి బోధించడానికి ప్రార్థన మరియు దేవుని వాక్యములతో సిద్ధపడండి.**

క్రైస్తవులను ద్వేషించిన పౌలు యేసే దేవుడని ఏవిధంగా తెలుసుకొన్నాడో **అ.కా. 9:1-19** చదివి తెలుసుకొండి. పరిశుద్ధాత్మను గూర్చి సరిక్రొత్త గ్రహింపు పౌలు ఏ విధంగా పొందాడో 17వ వచనంలో చూడండి.

**యోహాను 14:23-26**లో యేసు తన్ను గూర్చి, తండ్రిని గూర్చి మరియు పరిశుద్ధాత్ముని గూర్చి ఏం చెప్పాడో తెలుసుకోండి.

**యోహాను 5:19-30**లో మనం కుమారున్ని గౌరవించినట్టయితే ఎవరిని గౌరవించిన వారమౌతామో తెలుసుకొండి. ఎందుకా విధంగా పరిగణించబడుతుందో కూడా కనుక్కోండి.

**రోమా 1:1-4; 5:1-5; 7:4-6; 8:1-4; 8:6-11; 8:16, 17; 8:26-39; 14:14-18 మరియు 15:30-33**లో గల వాక్యభాగాలు చదివి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఏకంగా మనలో ఏ కార్యం చేస్తారో లేదా మనలో ఏ సామర్థ్యం కలిగిస్తారో కనుగొనండి.

**గమనిక :** క్రొత్త నిబంధన త్రిత్వాన్ని గూర్చి అనేక విధాలుగా వివరించింది.

తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ; సృష్టికర్త, రక్షకుడు, శుద్దీకరణ చేయువాడు.

దేవుడు, ప్రభువు, పరిశుద్ధాత్ముడు; రాజు, మెస్సయా, బోధకుడు.

ఈ **ప్రాఖ్యమైన సత్యాలను** జ్ఞాపకముంచుకోండి.

- త్రిత్వము శ్వాశతమైన దేవుడు, భౌతికమైన ఈ లోకం యొక్క సమయము మరియు స్థలానికి అతీతమైనవాడు.
- దేవుడు యేసు రూపంలో ఒక నిర్థిష్ట సమయంలో (యేసు జన్మం) నిర్థిష్ట స్థలంలో (బెత్లెహేము) మానవుడైనాడు.
- యేసు మానవునిగా జన్మించాడు. ఆయన దైవత్వంలోని శక్తిని మరియు మానవత్వంలోని బలహీనతను కనపర్చాడు.
- యేసు యొక్క వ్యక్తిత్వం దైవత్వం మరియు మానవత్వం యేకమైన వ్యక్తిత్వమని కొన్ని సంఘాలలో బోధిస్తారు. మరికొన్ని సంఘాల వారు యేసులోని దైవత్వం మరియు మానవత్వం వేరువేరుగా విలక్షణంగా ఉన్నాయని చెప్తారు. అయితే యేసు దేవుడు మరియు మానవుడు కూడా అని తెలుసుకోవడం మరియు నమ్మడం ప్రాముఖ్యమైన విషయం.

**మిమ్మల్ని పరీక్షించుకోండి :** యేసును మరియు క్రొత్త నిబంధనను అనుసరించి క్రింది వానిలో ఏ అభిప్రాయాలు సత్యమైనవి?

- కేవలం దేవుడు మాత్రమే చేయగల పనులు యేసు చేశాడు.
- యేసు తండ్రితో మాట్లాడుతాడు మరియు తండ్రి యేసుతో మాట్లాడుతాడు.
- యేసు పరిశుద్ధాత్మున్ని మనవద్దకు పంపిస్తాడు మరియు యేసు ఆత్మరూపంలో మన యొద్దకు వస్తాడు.
- మనం యేసును ఘనపర్చినట్టయితే దేవున్ని ఘనపర్చినట్టే.
- మనం తండ్రికి మరియు కుమారునికి మరియు పరిశుద్ధాత్మునికి ప్రార్థించవచ్చు.

*(జవాబు : పై అభిప్రాయాలన్ని సత్యమే)*

## అతనే సియస్ మరియు ఏరియస్

నాల్గవ శతాబ్దానికి చెందిన ఇద్దరు ఐగుప్తు తత్వవేత్తలు యేసు ఎవరు అనే అంశం మీద వాదోపవాదాలు చేశారు. ఏరియస్ అనే వేదాంతి త్రిత్వాన్ని నిరాకరించాడు, మరియు దేవుని ఏకత్వాన్ని ప్రధానంగా నొక్కిచెప్పాడు. యేసు బాప్తిస్మం పొందుతున్న సమయంలో దేవుని వాక్యం దిగివచ్చినందున ఆయన మెస్సయ్యా అనబడే "దేవుని కుమారుడు" అయ్యాడని అతడన్నాడు. అతని బోధనలు రోమా సామ్రాజ్యామంతటా ప్రబలాయి.

యేసు జన్మించి బాప్తీస్మం పొందక ముందు నుండి కూడ తండ్రితో ఉన్న సజీవమైన వాక్యమే "దేవుని కుమారుడు" అని **అతనేసియస్** అనే తత్వవేత్త బోధించాడు. ఆ ఏకైక దేవుడే నిత్యత్వంలో ఇద్దరు అంటే తండ్రి–కుమారులని అతడన్నాడు. ఆ తర్వాత పరిశుద్ధాత్ముడు కూడ దేవుడని అతడంగీకరించాడు. మరియు అద్వితీయ దేవుడు నిత్యత్వం లో ముగ్గురు అంటే తండ్రి, కుమార, పరిశుద్ధాత్ములని బోధించాడు.

**క్రీ॥శ॥ 325**లో ఆ సామ్రాజ్యంలోని సంఘ నాయకులందరు నైసియలో సమావేశమయ్యారు. వారిలో ఎక్కువ మంది ఏరియస్ అభిప్రాయాల కన్నా అతనేసియస్ బోధనలే వాక్యానుసారమైనవని గుర్తించారు. కాబట్టి అతనేసియస్ బోధించిన త్రిత్వపు సిద్ధాంతాన్ని వారు అంగీకరించారు. ఈనాడు క్రైస్తవులలో అధిక శాతం త్రిత్వాన్ని నమ్ముతారు. దానిని నమ్మని వారిని "ఏరియస్‌లు" అంటారు.

కొన్ని **మతాలు** యేసును దేవునిగా అంగీకరించవు. యేసు దేవుడని ఆయన శరీరంతో మరణం నుండి తిరిగి లేచాడని "యెహోవా సాక్షులు" అనే సమాజం వారు నమ్మరు. యేసు మరణించిన తర్వాత దేవుడయ్యాడని కాబట్టి "మార్మన్‌లు" కూడ దేవుళ్ళవుతారని "మార్మన్‌లు" అనబడే తెగవారు నమ్ముతారు. యేసు అసలు దేవుడే కాదనీ ఆయన మరణించి తిరిగి లేవలేదని ఇస్లాం మతం బోధిస్తుంది. అయితే వీరిలో ఎవరూ బైబిల్ అదేశించినట్టు దేవున్ని ఘనపర్చినట్టుగా కుమారున్ని ఘనపర్చలేదు. (యోహాను 5:19–30)

**2. మీ తోటి పనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలు రూపొందించుకోండి.**

మీ సంఘంలోని విశ్వాసులు త్రిత్వాన్ని అర్థం చేసుకోవడానికి కష్టపడినా లేక అబద్ధబోధకుల బోధనవల్ల అయోమయ స్థితిలో పడినా వారిని దర్శించి క్రింది సత్యాలను వివరించండి :

- యేసు నిత్యత్వంలో దేవుని కుమారుడు కాని మానవుడయ్యాడు మరియు నిరంతరం దేవుడు మరియు మానవుడుగా ఉంటాడు.
- త్రిత్వమంటే ముగ్గురు దేవుళ్ళ కాదు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడైన ఏకైక దేవుడు.
- దేవుడొక్కడే మరియు ముగ్గురు వ్యక్తులు కూడ. మానవులెవరూ వివరించలేని గొప్ప మర్మమిది. మనం వారిని కలపము వారు ముగ్గురు వేరువేరు వ్యక్తులైనా ఏకమై వున్నారు.

- యేసు శాశ్వతమైన దేవుడు. ఆయన మానవుడయ్యాడు ఆయన దేవుడు మరియు మానవుడు కూడ. యేసు మానవుడు కాని యేసులో నివసించడానికి దేవుని వద్ద నుండి పంపబడ్డ ఆత్మయే క్రీస్తు అని చెప్పడం మాత్రం సత్యం కాదు.
- తండ్రి మరియు కుమారుడు శాశ్వతంగా ఒకరితో ఒకరు సంభాషించుకొంటారు మరియు సహకరించుకొంటారు. కుమారుడు మానవుడైన తర్వాత, ఆయన మరియు తండ్రి సంభాషించుకోవడం మరియు సహకరించుకోవడం కొనసాగించారు. అందువల్ల యేసు దేవుడైతే తండ్రికి ప్రార్థించనవసరం లేదని చెప్పడం సరికాదు.
- "త్రిత్వం" అనే పదం బైబిల్‌లో కనబడదు అయితే బైబిల్‌లో మనకు కనిపించే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మల ఏకత్వాన్ని వివరించడానికి మనమా పదం ఉపయోగిస్తాం. రోమన్ క్యాథలిక్కులు "త్రిత్వం" అనే సిద్ధాంతాన్ని కనుగొన్నారని చెప్పడం అసత్యం.

నాయకులకు శిక్షణనిచ్చే ఇతర సంఘాల కాపరులను కలుసుకొని ఈ సత్యాలను గూర్చి వారు నేర్చుకోవడానికి సహాయం చేయండి.

**3. మీతోటి పనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

ప్రస్తుత అవసరాలకు తగిన కార్యక్రమాలు ఎన్నుకోండి

- **అ.కా. 9:1–19**లో యేసే దేవుడని సౌలు ఏ విధంగా తెలుసుకొన్నాడో వివరించే కథను మరియు పరిశుద్ధాత్మన్ని గూర్చి ఆ తరువాత క్రొత్త అవగాహనను ఎలా పొందాడో (17వ) వివరించే కథను చెప్పండి లేదా చదవండి.
- **రోమా 1:1–4** చదవండి మరియు మన రక్షణ కార్యంలో మన పవిత్రతలో యేసు కొరకు మనమిచ్చే సాక్ష్యాలలో, దేవుని కొరకు మనంచేసే ప్రతిపనిలో త్రిత్వం ఎలా ఇమిడి ఉన్నదో వివరించండి.
- పాఠం మొదటి భాగంలో మీరేం నేర్చుకొన్నారో **వివరించి** అవే ప్రశ్నలడగండి.
- **పిల్లలు** తాము సిద్ధపర్చిన అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.
- అతనేసియస్ మరియు ఏరియస్‌ల **కథ** చెప్పండి.
- యేసు దేవుడని తాము మొదట ఎలా గుర్తించారో విశ్వాసులు **సాక్ష్యమివ్వాలి.**
- **ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి మత్తయి 3:13–17 చదవండి. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్ముడైన దేవుడు యేసు బాప్తీస్మంలో ఏ విధంగా కలిసిఉన్నారో ప్రభురాత్రి భోజనంలోనూ అలాగే కలిసి ఉన్నారని వివరించండి. పాపానికి ప్రాయశ్చిత్తంగా నిర్దోష రక్తం చిందించబడాలని తండ్రి ఆదేశించాడు. కుమారుడు తన రక్తాన్ని చిందించాడు. మనం ప్రభురాత్రి భోజనంలో రొట్టెను మరియు ద్రాక్షారసాన్ని తీసుకొన్నప్పుడు పరిశుద్ధాత్ముడు యేసు శరీరం మరియు రక్తంలో మనం పాలుపొందేలా చేస్తాడు (1 కొరింథీ 10:16–17).
- ఇద్దరు లేక ముగ్గురు ఒక గుంపుగా ఏర్పడి ప్రార్థించండి. కార్యక్రమాలకు రూపకల్పన చేయండి. మరియు ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.
- అందరు కలిసి మత్తయి 3:16–17 **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net